# Andhra Jyothi

## Megha Hackdan winner.... \' Direction SMS\'

**Date: 11/07/2015 | Edition: Hyderabad | Page: 8 | Source: Bureau | Clip size (cm): W: 18 H: 13**

**Clip: 1 of 1**


India Media Monitor

# మెగా హ్యాకథాన్ విజేత.. 'డైరెక్షన్ ఎస్ఎంఎస్'

- ఒకే ఒక్క ఎస్ఎంఎస్ దారి చూపుతుంది
- గోకరాజు రంగరాజు కళాశాల విద్యార్థుల ఆలోచన

ఆంధ్రజ్యోతి, హైదరాబాద్ సిటీ: వెళ్లాల్సిన దారి కోసం గూగుల్ మ్యాప్‌ను ఫాలో కావాల్సిన అవసరం లేదు. స్మార్ట్‌ఫోన్ లేకపోయినా, ఇంటర్‌నెట్ కనెక్షన్ లేకపోయినా ఎంచక్కా మీరు వెళ్లాలనుకున్న గమ్యాన్ని సులువుగా చేరుకోవచ్చు. దీనికి మీరు చేయాల్సిందల్లా మీ బేసిక్ ఫోన్ నుంచి ఒక్క ఎస్ఎంఎస్ కొడితే చాలు.. మీకు దారి చూపే సందేశం మీ ఫోన్‌కు టెక్ట్స్ రూపంలో వచ్చేస్తుంది. దాన్ని చదువుకుంటూ మీ గమ్యస్థానానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేరుకోవచ్చు. ఇది గోకరాజు రంగరాజు ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో బీటెక్ ఈసీఈ చదువుతున్న నలుగురు ఇంజనీరింగ్ విద్యార్థుల ఆలోచనకు ప్రతి రూపం డైరెక్షన్ ఎస్ఎంఎస్ వెంకటేష్, హరీష్, సృజన్, నిఖిల్ కలిసి రూపొందించిన ఈ అప్లికేషన్‌ను మెగా హ్యాకథాన్‌లో ప్రథమ విజేతగా నిలిచింది.

### ఆలోచన ఎలా వచ్చిందంటే..

ప్రస్తుతం వెళ్లాల్సిన దారిని వెతకడానికి స్మార్ట్‌ఫోన్‌లో ఇంటర్‌నెట్ ద్వారా గూగుల్ మ్యాప్స్‌ను ఫాలో అవుతారు. అయితే, ప్రస్తుతం మన జనాభాలో 30-40 శాతం మంది మాత్రమే స్మార్ట్‌ఫోన్‌లు, ఇంటర్‌నెట్ విరివిగా వాడుతున్నారు. మిగతా 60 శాతం మంది బేసిక్ ఫోన్‌లను వాడుతున్నారు. అలాంటి వారు దారి ఫోన్ ద్వారా తెలుసుకోవడం ఎలా అనే ప్రశ్న నుంచే డైరెక్షన్ ఎస్ఎంఎస్ అనే అప్లికేషన్ రూపుదాల్చింది. అదే ఆలోచనకు అక్షరూపంలో కోడింగ్ చేస్తూ అందరిని మెప్పించారు. మీరు ఉన్న ప్రాంతం నుంచి వెళ్లాల్సిన ప్రాంతాల పేర్లను వారు సూచించిన ఒక నంబరకు ఎస్ఎంఎస్ చేస్తే కారు, నడక, బస్ మార్గాలకు సంబంధించిన సమాచారం మీ ఫోన్‌కు ఎస్ఎంఎస్ వచ్చేస్తుంది.




హ్యాకథాన్‌లో విజేతలుగా నిలిచిన విద్యార్థులు

### రెండు, మూడు స్థానాల్లో...

గచ్చిబౌలిలోని ట్రిపుల్ ఐటీలో హైసియా ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా హ్యాకథాన్‌లో రెండు, మూడో స్థానాల్లో యూనియాక్ట్, ఇంటెలిజెంట్ ట్రైయిన్ ఇంజన్ అప్లికేషన్‌ను జ్యూరీ సభ్యులు ఎంపిక చేశారు. స్మార్ట్ సిటీస్ నేపథ్యంలో జరిగిన ఈ హ్యాకథాన్‌లో వందలాది మంది ఐటీ నిపుణులు పాల్గొని రకరకాల అప్లికేషన్లను రూపొందించారు. జ్యూరీ సభ్యులుగా ఫౌండేషన్ ఫర్ ఫ్యూచరిస్టిక్ సిటీస్ అధ్యక్షురాలు కరుణా గోపాల్, హైసియా అధ్యక్షులు రమేష్ లోకనాథన్, ఎక్స్ క్యూబ్ ల్యాబ్స్ సీఈఓ భరత్ లింగం, ట్రిపుల్ ఐటీ హైదరాబాద్ ఫౌండేషన్ హెడ్ ఆఫ్ ఆపరేషన్స్ టామ్ థామస్, అప్‌టెక్ ఐడియా ల్యాబ్స్ ఎండీ పంకజ్ దివాన్, జిప్పర్ ఫౌండర్ అండ్ సీఈఓ ఆదిత్య పూచిలు వ్యవహరించారు.